M Reg No 3152.

14-7-50 శుక్రవారము

# జమీన్ రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 22 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 28

## ఈదఫా రాష్ట్రపతి ఎవరు?

నాసిక్ కాంగ్రెస్‌లో కాబోయే రాష్ట్రపతి ఎవరు అనే దానికి పూర్వరంగం బయలుదేరింది. ఇప్పటి వరకు శంకర్రావ్ దేవ్, పురుషోత్తమదాస్ టాండన్, ఆచార్య కృపలానీ పేర్లు ఢిల్లీ నుండి వినబడుతున్నవి. వీరేమి కాకుంటే, ఎవ్వరూ అనుకోని, వూహించని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య రంగా యీసారి రాష్ట్రపతి గావచ్చునని కూడా వినబడుతున్నది. పటేల్ సానుభూతి రంగాగారి పట్ల వున్నదని కూడా అంటున్నారు. ఏది ఎంతవరకు నిజమో ముందుముందుగాని తెలియదు.

# "ప్రజాస్వామికంలో విద్యావంతులదే నాయకత్వం"

## నాయుడుపేట హైస్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి గోపాలరెడ్డి ఉద్ఘాటన

"భవిష్యత్తులో ఆస్తిసంపత్తి లెక్కకురాదు. ఒక్క విద్యాబలమే పరిగణింపబడుతుంది. ప్రజాస్వామికంలో చదువుకొన్నవారికే నాయకత్వం. అందువల్ల అందరు విద్యావంతులు కావలసిందిగా నాకోరిక" అంటూ ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు, 12 తేదీ ఉదయం నాయుడుపేటలో బోర్డు హైస్కూలును ప్రారంభించిరి.

ప్రారంభోత్సవసభకు శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

పట్టణ కాంగ్రెసు తరపున శెట్టిపల్లి కోటయ్య మంత్రిగారికి ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పిస్తూ, యీ తాలూకా రాజకీయ బాధితులకు యీనాటికీ భూములివ్వలేదని, వెంటనే యిప్పించే ఏర్పాటు చెయ్యవలసిందని, టవున్‌లోని రేషన్ డిపోలను రిలీఫ్ షాపులుగా మార్చినందువల్ల, ప్రజలు బియ్యం లేక బాధపడుతున్నారని, ఒక్కొక డిపోలో కనీసం 5 బస్తాల బియ్యం నిల్వవుంచవలెనని కోరిరి.

పంచాయితీ బోర్డువారు అందజేసిన విజ్ఞాపన పత్రంలో డ్రెయినేజిలో నాయుడుపేటకు 219 స్థానం యివ్వబడిందని, మురికినీరు సౌకర్యం, మలేరియా నివారణ కార్యక్రమం నిర్వర్తించుటకు పంచాయితీబోర్డుకు శక్తి చాలదని, ప్రభుత్వం ద్వారా తగిన ధనసహాయంచేయించి డ్రెయినేజి విషయంలో నాయుడుపేటకు ముందు స్థానం వచ్చునట్లు చూడవలసిందిగా కోరిరి.

గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, మన జిల్లాలో మొట్టమొదట నాలుగు హైస్కూళ్ళు మాత్రం వుండినవని, 3 సంవత్సరముల క్రిందట 5 తాలూకాలు హైస్కూళ్ళు లేకుండా వుండినవని, యిప్పుడు హైస్కూలులేని తాలూకా లేదుగదా ఒక్కొక్క తాలూకాకు రెండేసి హైస్కూళ్ళు వచ్చాయని చెప్పిరి.

ఏమి చెయ్యలేదని ప్రభుత్వంమీదవచ్చే విమర్శలకు జవాబుచెప్తూ, కొన్ని వందల సంవత్సరాలుగా చితికిపోయిన గ్రామాలు ఒక్కసారి పునరుద్ధరింపగలమని ఆశించడం ధర్మంగాదని, యీ మూడు సంవత్సరాలలోపుగనే ఒక్క నాయుడుపేటకు సంబంధించే, చిరకాలంగా ప్రజలు వాంఛిస్తున్న మద్యనిషేధం, జమీన్‌దారీలరద్దు, హైస్కూలు స్థాపన జరిగిందని, జమీందారీలను రద్దుచేయడమేగాకుండా, 7, 8 లక్షలు ఖర్చుపెట్టి వాటిలో శిథిలమైన జలాధారాలను మరమ్మత్తు చేయిస్తున్నారని, అన్ని మార్పులు జరుగుటకు కొంతకాలం పడుతుందని, ఎవరో చేస్తారు, మనం అనుభవిస్తామనే మనస్తత్వాన్ని వీడి, ఎవరి ధర్మాన్ని వారు నిర్వహిస్తే దేశం త్వరలో ఔన్నత్యం పొందగలదని, యిదే దేశభక్తని నుడివిరి.

విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనకూడదని, సమ్మెలు కట్టడం తగదని, బాగుగా చదువుకొని దేశగౌరవాన్ని నిలబెట్టాలని ప్రబోధించిరి.



ఆంధ్రకాంగ్రెస్ వివాదాల పరిష్కర్తగా నియమింపబడ్డ శ్రీ యస్. కె. పాటిల్

లోకల్ కాంగ్రెస్ కమిటీ యిచ్చిన విజ్ఞప్తిపత్రానికి జవాబుచెప్తూ, జమీన్‌దారీలు రద్దు ప్రాప్తించనందున రాజకీయబాధితులకు భూములు యివ్వలేక పోయామని, యిప్పుడు తమ ఆధీనం క్రిందకు వచ్చినవి గనుక, త్వరలో యిచ్చే ఏర్పాటు చేయగలమని హామీయిచ్చిరి.

పంచాయితీ బోర్డువారికి సమాధానంచెప్తూ, నాయుడుపేటకు డ్రెయినేజిలో 219 స్థానం వచ్చిందంటే, యింతకన్నా వెనుకబడివున్న ప్రదేశాలు ఎన్నివుంటేవో అర్థమవుతుందని, 5 కోట్ల ఖర్చుతో, 5 సంవత్సరాల ప్రణాళికక్రింద నీటిని తీసుకుంటున్నారని, త్వరలో యీ పని పూర్తి కాగలదని, దానికి అందరు కృషి చెయ్యాలని సలహాయిచ్చిరి.

నాయుడుపేట బస్‌స్టాండు చాలా కాలంనుండి చాల అసహ్యంగా వుంటున్నదని, ప్రయాణీకులు వుండుటకు వసతిలేదని, ఒక కటిక, అడ్డం పెట్టి ఆర

—కొరకు 8 వ పేజీలో

## పొట్లపాడు అడవుల్లో కమ్యూనిస్టులు ?

దర్శితాలూకా పొట్లపాడు, పల్లెల అడవులలో కమ్యూనిస్టులున్నారనే సమాచారం తెలిసి, కందుకూరు పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు, వారిబృందం 6, 7 తేదులలో పొట్లపాడులో సహం ముసలా రెడ్డి, కరణం, గ్రామ మునసబు, కేసరి వెంకటరెడ్డిగార్లు యిస్లుసోదా చేసిరి. వెంకటరెడ్డి యింట్లో మాత్రం "రణభేరి" అనే పుస్తకం, మరికొన్ని పుస్తకాలు, పత్రికలు దొరికినట్లు తెలుస్తున్నది. పల్లెల చెవ్వు పోలీస్ స్టేషన్‌పై దాడిజరిగినప్పటి నుండి, యీ ప్రాంతంలో ప్రజలు భయపడిపోతున్నారు. —మా. ప్ర. వి.

## హైదరాబాద్ వృత్తాంతం

- ★ అబ్బాస్‌నింద-వెల్లోడి ప్రశ్న
- ★ ద్వంద్వ పరిపాలనకు స్వస్తి
- ★ స్టేట్‌లో మూడవ రాజకీయపార్టీ
- ★ నైజామును ముద్దయిగా చేయండి

కమ్యూనిస్టు చర్యలను అరికట్టడానికి ఇతర పార్టీల వారందరూ ఏకమై కృషి చేయవలసిందని ప్రధాని శ్రీ యం. కె. వెల్లోడి ఇటీవల ఒక ప్రకటన గావించెను. ఈ సందర్భమై కాంగ్రెస్ పార్టీ పెద్దలు కొందరు సోషలిస్టుపార్టీ నేతలతో మాట్లాడిరని తెలుస్తున్నది. కమ్యూనిస్టు ఉపద్రవము ఎదుర్కొనే 14 పాయింట్ల తీర్మానము రాష్ట్రమహాసభలో ఈ స్టేట్ సోషలిస్టుపార్టీ ఆమోదించినది. ఇంతకు మునుపు హ్యామికే 'విజన్' (వార)పత్రికలో అటువంటి సూచనలే కొన్ని చేయబడినవి. అందుచేత వల్లరూ కలసి పర్యటించుటకు ఒక వేదిక లభించినదని విమర్శకులు కొందరు భావిస్తున్నారు.

త్వరలో శ్రీ బూర్గుల రామకృష్ణరావు (రివిన్యూ, విద్యామంత్రి) గారు, శ్రీ వి. బి. రాజు (లేబర్ మంత్రి) గారు కమ్యూనిస్టు కల్లోలిత ప్రాంతాలలో పర్యటించబోతున్నారు.

జర్నలిస్ట్ ఖ్వాజే అహమద్ అబ్బాస్ ఇక్కడకు (జర్నలిస్టుమహాసభ సమయంలో) వచ్చివుండినపుడు తెలంగాణాలోని 'ఇనుపతెర'లోకి ప్రవేశించడానికి జర్నలిస్టులకైనా ప్రయత్నించారా, లేదా, లేకుంటే ఎందుకని చేయలేదు? ఎక్కడైనా అర్థించారా, అర్థించినచో ఎవరుచేశారా పని? అని ఆయన ప్రశ్నలవర్షం కురిపించి వెళ్ళినారు. జూలై 8 వ జరిగిన ప్రెస్ కాన్ఫరెన్సులో, ప్రధాని శ్రీ వెల్లోడి అక్కడచేరిన జర్నలిస్టుల

—కొరకు 8 వ పేజీలో



నెల్లూరుపట్టణంలో వనమహోత్సవం నాలుగురోజులు విజయవంతంగా సాగింది. ఆ వన మహోత్సవ కార్యక్రమంలో [illegible] శ్రీ నారాయణరావుగార్లను యీ చిత్రంలో చూడవచ్చును.

# "ఇంత తక్కువ వ్యవధిలో విూరు కాలేజి నెలకొల్పారు"

## "కాని, నెల్లూరుజిల్లాలో ఒక్క కాలేజితో విద్యార్థులు అవస్థపడుతూ, కావలిలో మరొకకాలేజి స్థాపించాలని ఎంత ప్రయత్నిస్తున్నా కాలయాపన జరుగుతూనేవున్నది"

—:0:—

## గుడివాడ కాలేజి ప్రారంభోత్సవంలో గోపాలరెడ్డిగారి విచారం

—x—

ఆంధ్ర విశ్వ విద్యాలయోపాధ్యక్షులు శ్రీ వి. యస్. కృష్ణగారు గుడివాడలో క్రొత్తగా స్థాపించబడ్డ కాలేజిని 6 వ తేది ప్రారంభించిరి. ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభకు అధ్యక్షతవహించిరి. ఈ ప్రారంభోత్సవ ములో శాసనసభ్యులు శ్రీమతి సీతామహాలక్ష్మమ్మ, కొల్లిపర సూరయ్య, మాకల వీరరాఘవయ్య, మాజీమంత్రి కూర్మయ్య, పల్లపల్లిరాజా, గొట్టిపాటి బ్రహ్మయ్య, దుగ్గిరాల బలరామకృష్ణయ్య ప్రభృతులు పాల్గొనిరి. ప్రారంభోత్సవం సరిగా మధ్యాహ్నం 3-20 గంటలకు జరిగింది.

కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ రాజా వెంకటాద్రినాయ్డుగారు, కాలేజిస్థాపనలో అప్పటివరకు జరిగిన కృషినినివేదిస్తూ, ప్రస్తుతం యీ కాలేజి "గుడివాడ కాలేజి" అనివ్యవహరింపబడుతుందని, లక్షరూపాయలు యిచ్చినవారిపేరు పెట్టదలచితి మనియు చెప్పిరి.



మన రాజకీయనాయకులు యూనివర్సిటీ విద్య విషయంలో నాయకత్వం వహించి, దానిని వృద్ధిపరచవలెనని, విద్యార్థులలో క్రమశిక్షణ చాల అవసరమని, యీ విషయంలో తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలెనని, కమ్యూనిస్టుగానో, మరే 'యిస్టు' గానో మారుటకు అవకాశమున్న యీరోజుల్లో తల్లిదండ్రులబాధ్యత చాలహెచ్చు వున్నదని చెప్పిరి.

అధ్యక్షులు గోపాలరెడ్డిగారు వుపన్యసిస్తూ "చాలతక్కువవ్యవధిలో, రెండులక్షల రూపాయలు డిపాజిటుచేసి, వర్గభేదములేకుండా, యీ విషయంలో పనిచేసినందుకు కమిటీవారిని అభినందిస్తున్నాను. నెల్లూరుజిల్లాలో ఒక్క కాలేజితో విద్యార్థులు అవస్థపడుతున్నారు. కావలిలో మరియొక కాలేజి స్థాపించవలెనని మావారు ఎంతగా ప్రయత్నించుచున్నను కాలయాపన జరుగుచునే వున్నది" అనిరి. విద్యార్థుల నుద్దేశిస్తూ, రాజకీయ నాయకులకు మనకిప్పుడు కొదువలేదనియు, బహుశా బహునాయకత్వమువల్లనే మన ఆంధ్రుల స్థితి యిలా వున్న దేమోననియు, విద్యార్థిదశలో రాజకీయప్రవేశములేకుండా, విద్యయందేబుద్ధిని లగ్నముచేసి, తర్వాత ఏవిధమైన జీవితమునైన ప్రారంభించవచ్చుననియు, 1939, 42 సంవత్సరములను మనస్సులలోవుంచుకొని, ఇప్పుడుకూడా అనేకవిధముల విద్యార్థులు వర్తించుటకు వీలులేద నియూ నుడివిరి.

ఆంధ్ర యూనివర్సిటీ యింటర్మీడియట్ పూర్తి కాగానే, సైనికవృత్తులకు పోవుటకు అవకాశంలేని వారికి వెంటనే వృత్తులలో ప్రవేశించుటకు వీలుగా అప్లయిడు ఫిజిక్సు, కోమర్స్ మైన్సు వగైరాలు పెట్టబోవుచున్నామని, వెలిబుచ్చిరి.

దుగ్గిరాల బలరామకృష్ణయ్య, కొల్లిపర రమణయ్యచౌదరిగారు, వీర్నేని సుబ్రమణ్యం, ఏ. ఎఫ్. త్యాగరాజు (ప్రిన్సిపాల్) గారలుకూడా వుపన్యసించిరి. —ఒక విలేఖరి.

కృష్ణజిల్లా రాజకీయంగా వేగాక, అన్నివిధముల మనరాజధానిలో అభివృద్ధికరమైన జిల్లా అనియు, అందులో గుడివాడ గుండెకాయ అనియు, యిప్పుడు కాలేజి సర్వతోముఖాభివృద్ధికి తన సహాయసంపత్తి ఎల్లప్పుడు సిద్ధమనియు, మద్రాసు యూనివర్సిటీకన్న, విద్యాభివృద్ధికి మన యూనివర్సిటీయే ఎంతో వుదారంగా పాటుపడు చున్నదనియు అభిప్రాయమును వెలిబుచ్చిరి.

తర్వాత శ్రీ వి. యస్. కృష్ణగారు వుపన్యసిస్తూ, యింతతక్కువవ్యవధిలో కాలేజి స్థాపించుట యూనివర్సిటీ చరిత్రలో యిదేప్రథమమని దీనికి కమిటీవారిన్నీ, ప్రజాసానుభూతియే కారణమని, యూనివర్సిటీ శక్యము విద్యాభివృద్ధి చేయుటకు తగిన సహాయము చేసెద మనియు చెప్పిరి.

## సభాతత్త్వాలు

— కె. సభా —

సభాతత్త్వము సమత తత్త్వము
శాంతికోరే సాధు తత్త్వము
మర్మముల విడమరచి చెప్పునురా!
మనసిచ్చి వింటె
వీరతత్త్వము విూకుచెప్పునురా!

కాళిదాసుకు కరము మోడ్చి
షేక్స్పియరుకు చేతులెత్తి
పల్లెకొక్క పిల్లి నిచ్చితిరా
ఆమీద వేమన
బ్రహ్మన్నల పదములంటితిరా!
మెల్లకొక్క మల్లె నిచ్చి
ఖళనే గెదంగి కొంగ

## కస్తూరీదేవి విద్యాలయం

విరాళములు యిచ్చినవారికి కృతజ్ఞత

1. పొట్లపూడి, స్వర్గీయ ఇందుపూరు వెంకటరెడ్డిగారి భార్య బుజ్జమ్మగారు తన భర్తగారిపేర విద్యాలయమున ఒక గది నిర్మించుటకగు వ్యయమునిమిత్తం రు5000లు విరాళమిచ్చిరి.

2. చతుర్వేదుల రామచంద్రయ్యగారు పేదబాలికల విద్యానిధిక్రింద ప్రతిసంవత్సరము యిచ్చే రు 2000 లమీద వడ్డీ 4-7-50 తేది 120 రూ.

3. పొట్లపూడి, తిరుమూరు కృష్ణారెడ్డిగారు పేదబాలికల విద్యానిధిక్రింద రు 60.

4. పి. నారాయణరెడ్డిగారు, (న్యూ యిండియా యిన్ష్యూరెన్సు) రు 70.

పైవిధంగాయిచ్చిసహాయపడిన దాతల కెల్లరకు మా కృతజ్ఞతాపూర్వక వందనములు. ఇట్లే తక్కినవారును సహాయపడప్రార్థన.

ఇట్లు
తిక్కవరపు రామిరెడ్డి.
రేబాల దశరథరామిరెడ్డి
పొణకా కనకమ్మ

వెంకమకు పంపంగి నిచ్చితిరా!
పసనలోజమ్మకు
పిరికినా గోబాల జేసితిరా!

పిసిగి పని చేపారి పోయిన
చితికిపోయిన జీవనమున
విరిగిపోయిన ఎముక చెత్తితిరా!
నావేడిగుండెల
నెత్తుటితో అది ముంచి రాసితిరా!
గుండెలుండే మనుషులుంటే
మండిపోయిన ఎడదనుండి
చిమ్ము రక్తపు ధార తత్త్వమురా!

ఈ తత్త్వమందున
జగతి నిత్యము సత్యమనియేరా!

పాపపుణ్యము పేరుతో
పట్టపగలే దోపిడీలు
కర్మమని నీ జీవితమ్మునురా
గడిచెను గడిచెను
మర్మమున చెరబట్టుచుండిరిరా!

కులము మతముల పేరుతో నీ
కొంపలన్నిట కూల్చుచుండిరి
దలముబట్టిన ఘాందసముతోరా!
నిలబ్రతుకులంతా
సగలతోనే పాడుచేసిరిరా!

ఇజములతో ఈ జగంబంతా
గజిబిజై కంగారుపడెరా
పేదరికమున ఇజములేమిటిరా!
పిడికేడు మెతుకులు
కోరుకు తెరువును మరువబోకుమురా!

ప్రజాస్వామ్యము కావలంటూ
పేదలకే రాజ్యమంటూ
గాలిమాటల మూటగట్టిరిరా
ఈ మాటలతో నీ
ఓటుకై ఎదురుచూస్తిరిరా!

తెలుసుకో నీవారు ఎవరో
కలుసుకో ఆకలిగొనువారలందరు
మనసుమనసు కలిసిపోవునురా
నిరుపేదప్రజల
నిండుకోర్కెలు పండిపోవునురా!

## జమీందారీ సమస్యలు

## మేకల పుల్లరి

వెంకటగిరి ఎస్టేటు మేనేజరుగారు ఆధీనం లోని భూములు, అడవులు, పొరంబోకులలో మేకలు మేయరాదని యీలామేత యిరువుల స్వాధీన్యాపన చేయవలెనని కొన్ని వృత్తుల్లు తహశిల్ దార్లకు యిచ్చారు.

— కొరకు 6 వ పేజిలో


## సోషల్ లాడ్జి ★ ట్రంకురోడ్డు - నెల్లూరు

(వినాయకసినిమా ఎదుట)

| | |
|---|---|
| శాకాహారుల భోజనం | రు 0—8—0 |
| మిలిటరీ భోజనం | 0—12—0 |
| క్యారియర్ | 0-8-0, 0-12-0, 1-0-0 |

—యస్. వి. రెడ్డి.

సువాసనకు! రుచికి!! గుణమునకు!!!

ఎల్లప్పుడు

★ జయా కాఫీ

వాడుడు



వెలస్వల్పము  ఫల మధికము!!




## జమీన్ రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | 6—4—0 |
| విడిప్రతి | 0—2—0 |


## శిస్తు తగ్గుదల చట్టం

ఒకటి 2 అణాలు, పోస్టేజి 9 పైసలు
"జమీన్ రైతు"కు వ్రాయండి.



**In the Court of the District Munsif of CHITTOOR**

Execution Petition No. 501/49.

Original Suit No. 418/44.

R. B. Ramanuja ayyangar

— Ex- Petitioner, D. H.

Mani Gangamma & 2 others

— J. Ds.

Please take notice that sale in the above Execution petition will be held in the District Munsiffs court at Chittoor on 31-7-50 at 11 A. M. The lands are situated in Kangundi Zamindari Palamaner taluk, Chittoor District

—*C. Munuswami Chetty,*
Advocate for Decreeholder.

